RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి91 పేజీలు 04సోమవారం15 సెప్టెంబర్2025



# పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలి..

మన సాక్షి గొంతుక డెస్క్ పార్టీ నేతలందరూ సమన్వయంతో పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా కృషి చేయా లని ఆదేశించారు. 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచా రం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించాలి. అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది. అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా. పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి' అని సీఎం స్పష్టం చేశారు.

# బీమాలో 100% ఎఫ్‌డీఐ



మన సాక్షి గొంతుక డెస్క్ బీమా రంగంలోకి 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను అనుమతించే బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశ పెడతామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.ప్రస్తుతం బీమా రంగంలోకి 74% ఎఫ్‌డీఐని అనుమతిస్తుండగా, దీన్ని 100 శాతానికి పెంచనున్నారు.



# తెలంగాణలో గొప్ప చారిత్రక కట్టడాలు

మన సాక్షి గొంతుక డెస్క్ ఈవెంట్స్ ఇండస్ట్రీతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.ఈవెంట్స్ ఇండస్ట్రీ ద్వారా విదేశాలకు వెళ్లకుండానే తెలంగాణను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు అద్భుతమైన కేంద్రంగా మార్చవచ్చని మంత్రి చెప్పారు. రాజస్థాన్‌తో పోలిస్తే తెలంగాణలో గొప్ప చారిత్రక కట్టడాలు, సంస్కృతి, పురాతన ప్యాలెస్‌లు ఉన్నాయని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.

మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ నుంచి ఇంకా నోటీసులు రాలేదు. స్పీకర్ నుంచి నోటీసులు వచ్చిన ఎమ్మెల్యేలు దానికి తగ్గట్టు సమాధానం ఇస్తున్నారు. నాకు నోటీసులు వచ్చాక లీగల్ ఒపీనియన్ తీసుకొని సమాధానం ఇస్తాను. ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను అని స్పష్టం చేశారు.



# అలయ్ బలయ్ కి ఆహ్వానం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు.. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానం అందజేశారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ ప్రస్తుతం తెలంగాణ రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో చర్చనీయాంశమైంది



# యూరియా కోసం క్యూ లైన్ లో మాజీ మంత్రి



మన సాక్షి గొంతుక డెస్క్ యూరియా కోసం ఓ మాజీ మంత్రి గంటల తరబడి క్యూలో నిలబడిన అంశం వైరల్ అవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో యూరియా కొరత పైన రేవంత్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. గతం లో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని.. అవగాహన లేని నిర్ణయాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తోంది. తాజాగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ యూరియా కోసం క్యూ లైన్లో నిలబడ్డారు. చాలా సేపు నిలబడిన తరువాత ఒక యూరియా బస్తా దక్కింది.

# నేపాల్ తొలి మహిళా ప్రధానిగా సుశీల కర్కి



మన సాక్షి గొంతుక డెస్క్ నేపాల్ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించిన సుశీల కర్కి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.నాకు, నా టీమ్‌కు పదవులపై ఆశలేదు. అధికారం అనుభవించాలనే ఉద్దేశం అంతకన్నా లేదు. మేము ఆరు నెలల కంటే ఎక్కువ సమయం పదవిలో ఉండము. ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన పార్లమెంట్‌కు అధికారాన్ని బదలాయిస్తాం. మరో విషయం మీ మద్దతు లేకుండా మేము ఎక్కువ రోజులు కొనసాగలేము. కేవలం 27 గంటల్లోనే నిరసనల కారణంగా దేశంలో విప్లవాత్మక మార్పు వచ్చింది. అల్లర్ల పేరుతో నిరసనకారులు పలు ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా నిప్పు పెట్టారు. ఇదంతా పక్కా ప్లాన్ ప్రకారం.. ఒక కుట్రలో భాగంగా జరిగింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుంది' అని ప్రధాని సుశీల తెలిపారు.

# పెద్ద గోల్కొండలో కొత్త పెట్రోల్ బంకు ప్రారంభం

## ప్రజలకు మరింత సౌకర్యం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## గ్రామాభివృద్ధే మా లక్ష్యం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మన సాక్షి గొంతుక.శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన హెచ్‌పి పెట్రోల్ బంకు ఆదివారం (సెప్టెంబర్ 14, 2025) ఘనంగా ప్రారంభమైంది. నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ ఆధ్వర్యంలో, సైదాబాద్ నివాసి కుమార్ చారి యాజమాన్యంలో ఈ పెట్రోల్ బంకు నిర్మితమైంది. రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, సీనియర్ నాయకుడు కే చంద్ర రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి బంకును




ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "పెద్ద గోల్కొండ గ్రామానికి ఈ పెట్రోల్ బంకు అందుబాటులోకి రావడం సంతోషకరం. ఇది స్థానికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల వరకు అభివృద్ధి పనులు చేరేలా కృషి చేస్తాం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటాం," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో నార్సింగ్ ఏఎంసీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మున్సిపల్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నీరటి రాజు ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీనివాస్, చిన్న గోల్కొండ ప్యాక్స్ చైర్మన్ బొమ్మదవనాకర్, చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, సరికొండ వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు వట్టెల సతీష్ యాదవ్, జగన్, వెంకటేష్, రవి, మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణయ్య, కోటేశ్వర్, రేణుక ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ రామ్ నాథ్ ముదిరాజు, విట్టల్ నాథ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పెద్ద గోల్కొండ గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సారాంశం:పెద్ద గోల్కొండలో నూతన హెచ్‌పి పెట్రోల్ బంకు ప్రారంభం స్థానికులకు సౌకర్యవంతమైన సేవలను అందించనుంది. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రామీణ అభివృద్ధికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.



# బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నూతన కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యుజన విభాగం ఎన్నిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యూత్ ప్రెసిడెంట్ మర్రివాగు రాఘవేందర్, వైస్ ప్రెసిడెంట్ తంగేడిపల్లి రాము, జనరల్ సెక్రెటరీ కవ్వగూడం అనిల్, జాయింట్ సెక్రెటరీ టంగటూర్ చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ గౌండ్ల లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

# విద్య వాలంటీర్ల ఎంపిక,

## పూర్తి పారదర్శకంగా విద్యా వాలంటీర్ల ఎంపిక.

## త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాల ప్రకటన గూడెం,



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు సెప్టెంబర్ 14,పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో విద్య వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యా వాలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 16 విద్యా వాలంటీర్లు. 16 ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యా వాలంటరీ పోస్ట్ కోసం ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ఒంటరి మహిళ అభ్యర్థులకు అదరపు మార్కులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆయమ్మ పోస్టుల కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణతతో కూడిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో కూడిన ఎంపిక బృందం ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి సిఫార్సులను అనుమతించకుండా కేవలం మెరిట్ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఆయా మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసిల్దార్లు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



# భాజపా సేవా పక్షం పక్వాడ వర్క్‌షాప్,

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 14,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో సేవా పక్షం పక్వాడ వర్క్‌షాప్ కార్యక్రమం ఆదివారం మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సీనియర్ నాయకుడు, అందూరు మున్సిపాలిటీకి చెందిన నర్సింగ్ రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండల అధ్యక్షుడు ఐలేష్ మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు అన్ని శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో, బూత్ అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సీట్లు గెలుచుకునే ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజన లక్ష్మి, యువమోర్చా అధ్యక్షుడు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సంజీవ్, బూత్ అధ్యక్షులు ముత్యాల గౌడ్, వీరారెడ్డి, తాళ్ల నరసింహ, కొత్తపల్లి మధు, యాదిరెడ్డి, పెంటారెడ్డి, బొంతపల్లి శ్రావణ్‌కుమార్, మహిళా నాయకురాలు అనిత, అనురాధ, మురళి యాదవ్, అంజి గౌడ్, రామగౌడ్, సబిత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 14,ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఆదివారం రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘంరామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని సభ్యులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే భవనంలో గల రామచంద్రాపురం ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ సంఘానికి కేటాయించడంతోపాటు నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మించబోయే పై అంతస్తులో ప్రెస్ క్లబ్ కు కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎంతో అనుభవం గల ప్రభుత్వ పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ అనునిత్యం అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, జర్నలిస్టులు దుర్గ వల్లభ్, వాసు, సులేమాన్, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# నేడు వికలాంగుల మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం సుబాన్ పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాది ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ రేపు జరిగే మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి అన్ని గ్రామాల నుంచి వృద్ధులు వితంతువులు వికలాంగులను పెద్ద ఎత్తున తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000, వెంటనే ఇవ్వాలి ఆమె ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి లేకపోతే వృద్ధులు వితంతువులు వికలాంగుల సత్త ఏందో త్వరలోనే చూపిస్తాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వర్కల్ కుమార్ ఎర్ర వెంకటయ్య వర్కర్ మస్తాన్ సిద్దాపురం కమలమ్మ వర్కల సుమతి, ఎర్ర సరోజ, సుభద్ర,ఎర్ర రజిని, ఎర్ర నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం బిజెపి పార్టీ మండల కార్యశాల



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని దుబ్బచర్ల గ్రామంలో.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల కళాశాల... యాదేశ్ మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ పిలుపుమేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి మండలంలోని దుబ్బచర్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో.. మండల అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో ఒక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ పిలుపునిచ్చారు.అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగయ్య యాదవ్ మాట్లాడుతూ "హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించింది. ఈ చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు.అలాగే, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవాకార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు.అదేవిధంగా, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి ,సేవాపక్షం ఉస్తావాల జిల్లా కన్వీనర్ అనంతయ్య గౌడ్,మండల సేవాపక్షం కన్వీనర్ సిద్దోజు మాధవ చారి,కో కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ యాదవ్ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు ఆర్ దేశ్యనాయక్,మంత్రి ముత్యం,కాసాని వెంకటేష్ గౌడ్,మండల బీజేపీ సర్పంచులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# సామాజిక సేవా కార్యక్రమాల్లో సీఐ వినాయక్ రెడ్డి





మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 14 సామాజిక సేవా కార్యక్రమాల్లో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమని పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణం లోని శ్రామిక భవన్ లో మంజిర విజ్ఞాన కేంద్రం, సిఐటియు ఆధ్వర్యంలో ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ల బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ వినాయక్ రెడ్డి. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం జరిగిన సమావేశంలో సిఐ వినాయక్ రెడ్డి ఇప్పుడున్న నేటి పరిస్థితుల్లో వైద్యం అతి ఖరీదైన ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుతో వారికి కొంత స్వాంతన చేకూర్చినట్లవుతుందన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలలో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమన్నారు. ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఆమేదా హాస్పిటల్స్ మరియు అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ డాక్టర్ల బృందమునకు అభినందనలు తెలియజేశారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో ప్రతిదీ లాభాలతో చూడకుండా ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యంఅందించడంఅభినందనీయమన్నారు. ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆమేదా హాస్పిటల్స్ డాక్టర్ రాజేంద్ర, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, మంజీర విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్, భాసిత్ లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా ముందుంటామన్నారు. గతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు సామాజిక బాధ్యతలో భాగంగా మహిళలకు టైలరింగ్, కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో ఏంవికే, సిఐటియు ముందుంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మూర్తి , సురేష్, వెంకటేశ్, గిరి, నర్సింగరావు, డాక్టర్ బృందం, హాస్పిటల్స్ సిబ్బంది రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీ రీయింబర్స్‌మెంట్ విడుదల అవసరం



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత తీగల శ్రీనివాస్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ప్రకారం, విద్యార్థుల విద్య హక్కు కాపాడబడాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఫీ రీయింబర్స్‌మెంట్ పెండింగ్ %-% విద్యార్థులపై ప్రభావంప్రస్తుతం రాష్ట్రంలోని అనేక ప్రైవేట్, ఎయిడెడ్ కాలేజీలు ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యతో అనేక కాలేజీలు బంద్ కు దిగడం, విద్యార్థుల తరగతులు నిలిచిపోవడం వంటి పరిస్థితులు తలెత్తాయి."విద్య అనేది పేదలకు కల కాదు, హక్కు కానీ ఫీ రీయింబర్స్‌మెంట్ లో ఆలస్యం వల్ల వేలాది మంది విద్యార్థులు చదువు కొనసాగించాలా? ఆగాలా? అనే దశలో ఉన్నారు. ఇది దురదృష్టకరం" అని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.కాలేజీల బంద్ %-% బాధితులు విద్యార్థులేఅన్ని విద్యాసంస్థలు ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు ఆలస్యమవుతున్నందుకు బంద్ చేపట్టాయి. దీనివల్ల అసలు నష్టపోతున్న వారు విద్యార్థులే అని ఆయన అన్నారు. "కాలేజీలు తమ సమస్యలు ప్రభుత్వంతో పరిష్కరించుకోవాలి కాని, విద్యార్థుల భవిష్యత్తును బలి ఇవ్వకూడదు" అని స్పష్టం చేశారు.ప్రభుత్వానికి సూచనలుతీగల శ్రీనివాస్ రావు ప్రభుత్వం దృష్టికి మూడు ప్రధాన సూచనలు చేశారు:1. పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని అత్యవసరంగా విడుదల చేయాలి.2. విద్యార్థుల తరగతులు కొనసాగించేందుకు కాలేజీల బంద్ తక్షణమే నిలిపివేయాలి.3. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా పద్ధతి ప్రకారం నిధుల విడుదల వ్యవస్థను పటిష్టం చేయాలి.విద్యార్థుల కోసం పోరాటం కొనసాగిస్తాం"పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్య ద్వారా మాత్రమే ముందుకు వెళ్ళగలరు. కాబట్టి వారి కలలు ఛిద్రమవకుండా ఉండేందుకు అవసరమైతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం విద్యార్థి యువజన,దళిత బహుజన సంఘాల జాక్ ఆధ్వర్యంలో చేస్తామని అని ఆయన దృఢంగా తెలిపారు.

# కాన్షీరామ్ రాజకీయ నినాదమే తెలంగాణలో బలపడాలి



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో..ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఇబ్రాం శేఖర్ గతంలో బహుజన్ సమాజ్ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా,డిప్యూటీ మేయర్‌గా గెలిచి,నేడు బహుజన్ సమాజ్ పార్టీ కొత్త తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మేము ఆనందంగా స్వాగతం పలుకుతున్నాము.ఈ సందర్భంగా ఇబ్రాం ను వారి నివాసం బాలాపూర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.తెలంగాణలో మాన్యశ్రీ కాన్షీరామ్ ఆలోచన విధానం ముందడుగు వేయాలని,అణగారిన కులాల అభ్యున్నతికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ,బీఎస్పీ నాయకులు ఎర్పుల అర్జున్,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.. మోహన్ రెడ్డి

### మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ మోహన్ రెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మోహన్ రెడ్డి తో పాటు జన్మదిన వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



## చల్లా నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శివసేనారెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన అధ్యక్షులు జాకిడి చరణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మరియు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ఈ యొక్క జన్మదిన వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

మన సాక్షి
గొంతుక

సోమవారం15
సెప్టెంబర్2025



## నోముల కంఠమహేశ్వర దేవాలయానికి స్థల వితరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల నోముల గ్రామాంలో కంఠమహేశ్వర సంఘం సమక్షంలో అధ్యక్షులు దూసరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన,ఈరమల్ల బాలరాం గౌడ్ కంఠమహేశ్వర దేవాలయానికి 6 గుంటల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. గ్రామస్తులు, సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దండు బుచ్చయ్య గౌడ్, కార్యదర్శులు దుబ్బాకుల స్వామి , ఈరమల్ల కన్నమ్మ, దండు సువర్ణ సంఘ సభ్యులు ఈరమల్ల నరసింహా గౌడ్ ,ఈరమల్ల శివయ్య గౌడ్, చెరుకు బుగ్గయ్య గౌడ్, దండు ఉప్పలయ్య గౌడ్ , దండు బాలయ్య గౌడ్,దండు సత్తయ్య గౌడ్, ఈరమల్ల యాదగిరి గౌడ్,దండు కృష్ణ గౌడ్, దూసరి చెన్నయ్య గౌడ్ , దండు బాలరాజు గౌడ్ ,దూసరి భాస్కర్ గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్, ఈరమల్ల జంగయ్య గౌడ్, దండు నరసింహా గౌడ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, ఈరమల్ల భాస్కర్ గౌడ్,దూసరి శ్రీనివాస్ గౌడ్,దండు రమేష్ గౌడ్, దండు సంతోష్ గౌడ్, దండు బాలచందర్ గౌడ్ పాల్గొన్నారు.

# స్కేటింగ్ తో ఏకాగ్రత పెరుగుతుంది: కెఎల్ఆర్





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ క్యాంపు ఆఫీస్ ఆవరణలో కేఎల్ఆర్ మాట్లాడుతూ....చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు.హైదరాబాద్ %-% రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్ 6 %-% అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు.ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.




## బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ సెప్టెంబర్ 17 రోజున భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని ముందస్తుగా మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 29 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. మాజీ ఎంపీటీసీలు కొల్లూరు గంగాధర్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్లప్రసాద్. కెల్లేటి రమేష్. ఓకే రా మల్లేశం యాదవ్. కటకం లత. అవుదుర్తి రమ. సంకీర్త్ .మధు. ఆనందం. పిల్లి రాజశేఖర్. గౌతమ్. రాజ్ కుమార్. కొణిదల రాజన్న. గడ్డం నాగరాజ్. గడ్డం మల్లేశం. హరీష్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మిర్జాగూడ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని మిర్జాగూడ గ్రామంలో నూతన కురుమ సంఘం కమిటీని మండల అధ్యక్షుడు బండమిది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్, బర్నీ రాజు, మాజీ వైస్ ఎంపిపి కురుమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షులుగా కంది లక్ష్మణ్, ఎండికోల శ్రీశైలం కురుమ టెట్, సెక్రటరీగా రాచురి ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీగా కోటె వంశీ, ఒగ్గు వినయ్, సాయి, కోశాధికారి ఒగ్గు శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురుమ సంగం అభివృద్ధి కోసం కృషి చేయాలని, కురుమల ఐక్యత కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు మల్లేష్ ఉన్నారు.



## నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

మేడిపల్లి మన సాక్షి గొంతుకబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 343వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తన మేధస్సును, తన జీవితాన్ని భారతీయుల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దార పోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,1919లో బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత,పీడిత,బడుగు,బలహీన,అంటరాని వర్గాలు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితిని, నాటి బ్రిటిష్ ప్రభుత్వం గుండె కరిగేలా సభికులు మంత్రముగ్ధులయ్యే విధంగా ఉపన్యసించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బ్రిటిష్ పత్రికలు సైతం అభినందించాయి.అలాంటి మహోన్నత వ్యక్తి అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత, విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని, బడుగు బలహీన వర్గాలు చైతన్యవంతమై తమ హక్కుల కోసం పోరాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్, రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య, బండారి సాయి, జడ శ్రీనివాస్, సవరపు బయన్న, భరత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి చిన్నరేవల్లి రోడ్డుపై ప్రజల ఆవేదన

సొంత ఖర్చుతో రహదారి మరమ్మత్తులు చేసిన కాంగ్రెస్ నాయకుడు
రైతులు, వాహదారుల ఇబ్బందులు కొనసాగుతున్నాయి



కేశంపేట, సెప్టెంబర్ 14(మన సాక్షి గొంతుక)మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామం నుండి చిన్నరేవల్లి వెళ్లే రహదారి పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. ఇటీవలి వర్షాల కారణంగా రహదారిపై ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. దాంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.రైతుల పరిస్థితి కంటికి రెప్పలా భావించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిప్పిశెట్టి సుదర్శన్ స్వయంగా ముందుకు వచ్చి తన సొంత నిధులతో మట్టిని వేసి రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. ఆయన వెంట డీలర్ శ్రీను, నిరంజన్, శ్రీను, గ్రామ రైతులు ఉన్నారు.రైతులు, ప్రజలు మాట్లాడుతూ తాత్కాలికంగా మట్టి వేయడం వల్ల కొంత ఉపశమనం లభించినా, రహదారి పూర్తిగా మళ్లీ వేయకపోతే ఇబ్బందులు తొలగవు. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి” అని హర్షం వ్యక్తం చేశారు.






## తాత వరల్డ్ లీడర్.. మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్..!

మన సాక్షి గొంతుక,:అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మనవడు, మంత్రి నారా లోకేశ్ కుమారుడు నారా దేవాన్ష్ అరుదైన ఘనత సాధించాడు. తాతకు తగ్గ మనవడిగా ప్రపంచస్థాయి రికార్డు నమోదు చేశాడు. ఫాస్టెస్ట్ చెక్‌మెట్ సాల్వర్ అవార్డును లభించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో దేవాన్ష్ పేరు నిలిచింది. లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా దేవాన్ష్ అవార్డును స్వీకరించాడు. ఈ వేడుకకు మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి హాజరయ్యారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. తన కుమారుడు సాధించిన ఈ విజయంతో తండ్రిగా పుత్రోత్సాహం పొందుతున్నానని తెలిపారు. ఇది కుటుంబానికే కాకుండా రాష్ట్రానికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు. టీడీపీ శ్రేణులు కూడా సంబరాలు చేసుకుంటూ.. “చంద్రబాబు వరల్డ్ లీడర్.. ఆయన మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్” అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నాయి.గతేడాది డిసెంబర్‌లోనే దేవాన్ష్ చదరంగంలో 175 క్లిష్టమైన చెక్‌మేట్ పజిల్స్‌ను కేవలం 11 నిమిషాల 59 సెకన్లలో పరిష్కరించి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు లండన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో అధికారికంగా వరల్డ్ రికార్డు హెూల్డర్‌గా గుర్తింపు పొందాడు.

## దేశం కోసం, మోడీ కోసం బీజేపీ రక్తదానం

రక్తహీనత నిర్మూలనే లక్ష్యంగా శిబిరాలు
మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమం



మన సాక్షి గొంతుక :శంషాబాద్: దేశం కోసం, ప్రజల కోసం, మోడీ కోసం సేవ చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని బీజేపీ సేవా పక్వాడ్ జిల్లా కో%-%కన్వీనర్ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి సహాయంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో బీజేపీ తరపున రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ శిబిరాల్లో పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ మానవతా సేవకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. “రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు సమయానుకూల వైద్య సేవలు అందించడంలో రక్తదానం ఎంతో ముఖ్యమైంది. పార్టీ శ్రేయోభిలాషులు, మోడీ అభిమానులు అందరూ రక్తదానం చేస్తే సమాజానికి మేలు చేసిన వారమవుతాం. ఇది మానవతా ధర్మం, ప్రతి ఒక్కరి బాధ్యత” అని పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడికి శివకుమార్ మాదిగ పిలుపు




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో జలపల్లి మున్సిపల్ ఇన్చార్జి ఎంజాల శివకుమార్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జల్పల్లి అధ్యక్షులు దేవేందర్ మాదిగ మాట్లాడుతూ.... వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికుల ఆధ్వర్యంలో పద్మ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండలం ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి జరుగుతుంది కావున జల్ పల్లి మున్సిపల్ గ్రామాల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పెన్షన్ దారులు తప్పనిసరిగా హాజరు కాగలరని సమయాన్ని దృష్టిలో పెట్టుకొని హాజరు కాగలరని కోరుతున్నాము జల్ పల్లి మున్సిపల్ ఇంచార్జ్ య%శీ%జాల శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జల్ పల్లి అధ్యక్షులు దేవేందర్ మాదిగ




# పెద్ద కురుమ అధ్యక్షులుగా కొట్టముల బుగ్గయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కురుమ సంఘం పెద్ద కురుమ అధ్యక్షులుగా కొట్టాముల మల్లేష్ తండ్రి బుగ్గయ్య ను ఎన్నుకున్నారు. అదేవిధంగా సెల్వోజి నిట్టు బాలయ్య తండ్రి సత్తయ్య ను,బీరప్ప స్వామి ఆలయచైర్మన్ గా అరిగే జంగయ్య తండ్రి బుచ్చయ్య ను ఆలయ ఉపాధ్యక్షుడు గౌర బీరప్ప ను, కోశాధికారి చిట్టె శివకుమార్ ను కురుమ సంఘం సభ్యులు అందరూ కలిసి బీరప్ప స్వామి గుడివద్ద నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యూత్ సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.



# ఈ మండల కేంద్రానికి దిక్కెవరు...?

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 14 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) మండల స్థాయి అధికారుల కార్యాలయాలు అన్నీ ఉన్న సాయంత్రం ఆరు అయిందంటే మండల కేంద్రం ఓ అంధకారంగా మారుతుంది. గొల్లపెల్లి మండలం తో పోల్చుకుంటే చుట్టుపక్కల గ్రామాలే శభాష్ అనిపించేలా కనిపిస్తున్నాయి. అని ప్రజలు పలు



ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల కిందట ఉరుము మెరుపులతో కురిసిన వర్షానికి వీధి దీపాలు కాంతుల కరువు ప్రధాన రహదారి అంబేద్కర్ చౌరస్తా నుండి నల్లగుట్ట కూడలి వరకు ఇదే పరిస్థితి ఉందని ప్రజలో గుసగుసలు వినిపి గొల్లపెల్లి మండలంలో కొన్ని వీదీల్లో వీధి దీపాలే కరువైనాయి. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అధికారులు ఇకనైనా స్పందించి వీధి దీపాల వెలిగేలా చూడాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

# సత్య సాయిబాబా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**275 మందికి వైద్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ**

**30 మందికి కంటి ఆపరేషన్లు అవసరం. ఆపరేషన్లను ఉచితంగా చేసి పేషెంట్లను ఇంటివద్ద వదిలిపెడతాం**

**సత్యసాయి సేవా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ మాజీ సర్పంచ్ పావని హనుమంత్ రెడ్డి**




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా సత్య సాయిబాబా చేవెళ్ల సమితి, శంకర్‌పల్లి భజన మండలి, గచ్చిబౌలి సత్య సాయి బాబా సేవ సమితి నిర్వాహకులు సమన్వయంతో ఆదివారం శంకర్‌పల్లి మండలంలోని రావులపల్లి కలాన్ జిల్లా పరిషత్ పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. హైదరాబాద్ మహానగరంలో పేరుగాంచిన ఎండి స్థాయి వైద్యులు డా. కె మదన్ మోహన్, డా. సుధాకర్ జనరల్ ఫిజీషియనులు, అప్తమాలజిస్ట్ డా. సింధు వారి సిబ్బంది, గైనకాలజిస్ట్, లాప్రోస్కోపిక్, లేజర్ సర్జన్ డా. ప్రత్యూష, డా చరణ్, డా. నిఖిల్ డా. భావన, డా. విహాసిత్ రెడ్డి, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, చేవెళ్ల పారా మెడికల్ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రిలోని నర్సింగ్ సిబ్బందితో పాటు ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని దాదాపు 275 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు సంబంధించిన మందులు, టానిక్ లు, ఉచితంగా అందజేశారు.గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలను వైద్యులకు తెలుపుకొని అందుకు సంబంధించిన సలహాలు తీసుకున్నారు. కంటి సంబంధ సమస్యలపై ఆపరేషన్లు చేయాల్సిన 30 మంది రోగులను వారి ఆస్పత్రులకు రమ్మని అక్కడ ఆపరేషన్లు ఉచితంగా చేయడమే కాకుండా వారిని వారి వారి ఇంటి వద్ద ఆసుపత్రి వాహనాలలో తీసుకువచ్చి, వదిలిపెట్టి వెళ్తామని సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా దాదాపు 70 మందికి కళ్ళజోళ్ళు వారి అడ్రస్ తీసుకొని వారి ఇంటికి వచ్చి ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ పావని హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు తోడ్పాటు అందించిన సత్యసాయి సేవా సంస్థలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భజన మండలికి చెందిన సభ్యులు మెడికల్ క్యాంపు నిర్వహణకు ఉపయోగపడ్డ భగవాన్ సత్యసాయి బాబా గచ్చి బౌలి సేవా సమితి సభ్యులకు, మార్గ నిర్దేశకులు గోపాలచారి, చేవెళ్ల సత్యసాయి బాబా సేవా సమితి నిర్వాహకులను కృతజ్ఞతా పూర్వకంగా వైద్యులను ఘనంగా సత్కరించారు. మెడికల్ క్యాంపు ఇన్చా ర్జిగా వ్యవహరించిన ప్రభాకర్ కు భజన మండలి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మల్యాల లో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల కేంద్రంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో



నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన దాదాపు గ్రామంలోని 229 మంది ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఇందులో 192మంది పెద్దలు 37మంది పిల్లలు వైద్య సేవలను అందుకున్నారు. ఈ వైద్య శిబిరంలో డయాబెటిస్ మరియు బిపి పరీక్షలను నిర్వహించడం జరిగింది. చర్మవ్యాధులు, దంత సంబంధమైన వ్యాధులు, చెవి ముక్కు గొంతు వ్యాధులు నిర్ధారించి అవసరమైన చికిత్స చేయడం జరిగింది. అవసరమైన వారికి ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది.ఆ తర్వాత అవసరమైన మేరకు మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ నీలారాపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రావణ్ కుమార్, డాక్టర్ ఇనుగుర్తి రాజశేఖర్, డాక్టర్ ఆగంతపు నరేష్, కంటి చూపు నిపుణుడు రామకృష్ణ , వైద్య సిబ్బంది మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

# తాటిపల్లి లో ఉచిత మెగా వైద్య శిభిరం



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని గ్రామపంచాయతి ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లబించింది. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె చౌరస్తాలో గల శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా.పెద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (యం.డి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 240 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి, కంచర్ల లక్ష్మన్ చారి మాట్లాడుతూ, వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. తమ గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డా. శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిరేణి మల్లేశం, అయిల్నేని ప్రభాకర్, తూకుట్ల రాజిరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది బూరుగు ప్రభాకర్, వొల్లాల జలేందర్, నరేష్, శ్రావణ్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఇబ్రహీంపట్నం విద్యార్థినిలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:జాతీయ స్థాయి కరాటే పోటీలు హైదరాబాద్ సాగర్ రింగ్ రోడ్ లోని కేకే గార్డెన్స్ లో ఆదివారం జరిగాయి. ఈ కరాటే పోటీలకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పలు మండలాల నుండి విద్యార్థినులు హాజరయ్యారు. ఆదివారం జరిగిన కరాటే పోటీలలో తెలంగాణ పబ్లిక్, స్కూల్, మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్స్, ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాల, రామోజీ ఉన్నత పాఠశాల, యాచారం జోవియల్ పాఠశాలల నుండి విద్యార్థినులు పాల్గొన్నారు.పోటీలలో ఆరుట్ల పాఠశాలకు చెందిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నుండి ద్వితీయ స్థానంలో 5,తృతీయ స్థానంలో 4, ఉన్నత పాఠశాల నుండి మొదటి స్థానాలలో 3,మోడల్ స్కూల్ 2, ప్రైమరీ 2, ఇబ్రహీంపట్నం 2, యాచారం జోవియల్ స్కూల్ మొదటి స్థానం 1, ద్వితీయ స్థానంలో 2 తృతీయ స్థానంలో 4, రామోజీ ఉన్నత పాఠశాలలో ద్వితీయ స్థానంలో 8 మంది విద్యార్థినులు,జాతీయ స్థాయి కరాటే పోటీలలో విజయం సాధించారు.కరాటే గ్రాండ్ మాస్టర్ (కోచ్) మంకాల అశోక్ కుమార్ తెలిపారు. మొదటి ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికి శాలువాలతో సన్మానించి కప్ లు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించారు.కరాటే అనేది క్రీడాకారుల ప్రతిభ, అంకితభావానికి నిదర్శనం. ఈ విజయాలు ఒలింపిక్, స్కూల్ గేమ్స్, నేషనల్ గేమ్స్, ఎస్ ఏ ఎఫ్ గేమ్స్, ఆసియన్ గేమ్స్, వరల్డ్ గేమ్స్ వంటి అనేక పోటీలలో పతకాలు సాధించడంతో పాటు, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కే ఐ ఓ)వంటి సంస్థల ద్వారా క్రీడాకారుల ప్రోత్సాహానికి దారితీస్తుందన్నారు. జాతీయ స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులకు, వారి పాఠశాల కోచ్‌లకు అభినందనలు తెలిపారు.



# మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో మిలాద్-ఉన్-నబీ శాంతియుత ర్యాలీ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 14,చేగుంట పట్టణ కేంద్రంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆదివారం మిలాద్–ఉన్–నబీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. జామే మస్జిద్ నుండి చేగుంట బస్సు స్టాండ్ , హై స్కూల్ , వివిధ వీధుల నుండి ఆఖ కి అమద్ మర్హబా నినాదాలు పలుకుతూ తిరిగి జామ మస్జిద్ వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా జామే మస్జిద్ మౌలానా మొహమ్మద్ అన్వర్ ఉల్ హాక్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త 1500 ఇయర్స్ జన్మదినని పురస్కరించుకొని ప్రవక్త చెప్పిన ఖురాన్ వ్యాఖ్యలను మతసామరస్యంతో అందరూ అనుసరించాలని పేర్కొన్నారు. ఐదు పూటల నమాజ్ పాటించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు సహనం శాంతి ప్రేమ విధానాలు అనుసరించి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వాహణ కొరకు సహకరించిన పోలీసులకు , మునిసిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ ర్యాలీలో సదర్ షకీల్ , రహీముద్దీన్ , ఇమామ్ అన్వర్ సాబ్ , జలీల్ , ఆరిఫ్ , హనీఫ్ , అలీ,యువకులు , చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# జనగామ విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ లో జరిగిన 29 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని విక్టరీ చోటోఖాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు.పథకాలు సాధించిన వారిలో అండర్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో మాట్ల జెస్సిక,అండర్ 8 సంవత్సరాల బాలికల విభాగంలో చెన్నోజు అక్షయ,అండర్ 8 సంవత్సరాల బాలుర విభాగంలో బండ శ్రీరామ్,మహేశ్వరం అశ్విత్ చంద్ బంగారు పథకాలు గెలుపొందగా,అండర్ 14 సంవత్సరాల బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఓరుగంటి అక్షిత్ మణివర్ధన్,12 సంవత్సరాల బాలుర విభాగంలో ఓరుగంటి నిక్షిత్ మణివర్ధన్,మట్ల సామ్యేల్ జాన్,సిల్వర్ మెడల్స్ గెలుపొందగా,బాలికల కలర్ బెల్ట్స్ విభాగంలో హృతిక,గుండా వర్షిని,బండ అవంతిక లు కాంస్య పథకాలు గెలుపొందారు.పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్,సీనియర్ మాస్టర్లు సదాశివుడు, బాబురావు,సురేష్, గిద్దలూరు శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

# పగిడ్యాల్‌కు వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదేశం




మన సాక్షి గొంతుక న్యూస్/ 14,సెప్టెంబర్ /గండీడ్, ప్రతినిధి: గండీడ్ మండలం పగిడ్యాల్ గ్రామం నుంచి పరుగులతాండకు వెళ్లే రోడ్డు వద్ద చెరువు అలుగు పారడంతో వర్షాకాలంలో నీరు నిలిచి రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి. ఈ సమస్య వల్ల పిల్లలు, ఉద్యోగస్తులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్, కృష్ణారెడ్డి, రమేష్, దుర్గా నాయక్, డాక్యా నాయక్ ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, అధికారులతో చర్చించి, ఈ రోడ్డుపై శాశ్వత వంతెన నిర్మాణానికి కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వంతెన నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో రాకపోకల సమస్యలు శాశ్వతంగా తీరనున్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభమై ప్రజల ఇబ్బందులు తొలగాలని కోరుకుంటున్నారు.

# కాలనీల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//కూల్ మైన్ ఏరియా.బాధ్యతగా వ్యవహరించాలిగోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్కాలనీల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సమాజ భద్రతలో తమవంతు బాధ్యతగా అందరూ వ్యవహరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ అన్నారు. శనివారం మధ్యాహ్నం రాం నగర్, సీతానగర్, మల్లి కార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వ హించారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టస్ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, టూఏ మోరి, ఆర్సీవో క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బంది తో 08 టీమ్ లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. గోదావరి ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పీ ఎస్ఐ లు నవీన్, రాజేష్, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలకపాత్ర







మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర : సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలక పాత్ర అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పివిఆర్ కళ్యాణ మండపంలో మధిర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటికి పరిష్కారం చూపడంలో జర్నలిస్టుల ది కీలక పాత్ర అని వారి సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు విలువలతో కూడిన వార్తలను ప్రజలకు అందించినప్పుడే విశ్వసనీయత పెరుగుతుందన్నారు. మల్లు భట్టి విక్రమార్క గెలుపుకు మధిర నియోజకవర్గ జర్నలిస్టులు తనకు ఎంతో సహకరించారని వారి సహకారాన్ని ఎప్పుడూ మరవమన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ కు జర్నలిస్టులకు వ్యక్తిగతంగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

మధిర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా మక్కెన నాగేశ్వరరావు, అధ్యక్షులుగా పాగి బాలస్వామి, కార్యదర్శిగా చేకూరి వినోద్, కోశాధికారిగా పల్లపోతు ప్రసాదరావు కార్యవర్గ సభ్యులు ప్రమాణ శ్రీకరం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర సిటీ కేబుల్ నిర్వాహకులు తుళ్లూరు శ్రీనివాసరావు, బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, శ్రీకృష్ణ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి సునీల్ మాదిగ, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, పిఆర్టియు నాయకులు ఆర్ రంగారావు, ఆర్ బ్రహ్మారెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగూర్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ కు పితృవియోగం

## సిరిగద్దే ముత్తయ్యకు నివాళులర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ





తిరుమలాయపాలెం సెప్టెంబర్ 14 (మన సాక్షి గొంతుక )తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మండల బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తండ్రి సిరిగద్దే ముత్తయ్య అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున చనిపోగా వారి పార్థివ దేహానికి సందర్శించి పూలువేసి నివాళులర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ముత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ బోడ మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ బత్తుల రవికుమార్ చీమ లక్ష్మయ్య శ్రీధర్ గద్దల వెంకట్రావు ఉడుగు ఉపేందర్ రెడ్డి దొడ్డి గుంతేటి వెంకటేశ్వర్లు వీరబాబు ఆధర్ బాబా శ్రీను మాజీ సర్పంచ్ తమీర వెంకటరెడ్డి మట్టా కృష్ణారావు ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవి కుమార్ గుగ్గిల్ల అంబేద్కర్ తాటికొండ కిరణ్ షేక్ సైఫుద్దీన్ మాజీ ఎంపిటిసి గోళ్ళ లింగయ్య గొల్ల చీమ లక్ష్మయ్య కర్నాటి శ్రీను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ పోలేపొంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి వెల్ఫేర్ హాస్టల్లో ఘనంగా అక్షరాస్యత ముగింపు వేడుకలు

## కార్యక్రమంలో పాల్గొన్న బీసీ డిస్టిక్ డెవలప్మెంట్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్








మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా అక్షరాస్యత దినోత్సవ వారోత్సవాలలో ముగింపు కార్యక్రమము బీసీ వెల్ఫేర్ హాస్టల్ మంచిర్యాల హమాలివాడ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమ అధ్యక్షులు బీసీ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్, వయోజన విద్య జిల్లా అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ ఉల్లాస్ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చదువుకున్న ప్రతి ఒక్కరికీ చదువు రానివారికి చదువు నేర్పించవలసిన బాధ్యత ఉంటుంది అని తెలియజేశారు. దసరా సెలవులలో విద్యార్థులు అంతా నిరక్షరాస్యులైన తమ తల్లిదండ్రులకి ఇరుగుపొరుగు వారికి అందరికీ కూడా చదువు నేర్పించాలి అని పదవ తరగతి ఇంటర్ పాస్ కానీ తల్లిదండ్రులని టాస్ ద్వారా పరీక్షలు కట్టించాలి అని తెలియజేశారు. మంచిర్యాల్ జిల్లా అక్షరాస్యత శాతాన్ని పెంచి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచడానికి చదువుకున్న యువతి యువకులు అందరూ కృషి చేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి ప్రెసిడెంట్ నాగుల రూప మాట్లాడుతూ ప్రతి మనిషి నిత్య విద్యార్థి అని ఏ వయసులోనైనా చదువుకోవచ్చు అని తెలియజేస్తూ అక్షరాస్యత శాతం లో మహిళలు వెనుకబడి ఉన్నారని మహిళల అక్షరాస్యత శాతం పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అందుకు లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్స ఎప్పుడు మీకు తోడ్పాటును ఇస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అక్షరాస్యత ప్రాముఖ్యతపై ఉపన్యాస పోటీలు, డ్రాయింగ్ పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు సఖి ప్రెసిడెంట్ నాగుల రూప ట్రెజరర్ బాలేశ్వరి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ బండ శాంకరి బహుమతులను స్పాన్సర్ చేయగా కార్యక్రమ అధ్యక్షులు పురుషోత్తం నాయక్, గౌరవ అతిధులు రైటర్ నాగుల రాధేశ్యామ్ చేతులమీదుగా ఈ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ హెచ్.డబ్ల్యు. ఓ సౌజన్య, సఖి క్లబ్ బోర్డు మెంబర్ గజ్జల శోభారాణి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కట్ల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



## పేరుకే సీసీ రోడ్డు కొద్దిపాటి వర్షానికి బురద మాయం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

చింతకాని మండలంచిన్నమండవ గ్రామంలో రాచకొండ అంజయ్య మరియు గుదిది వేంకటేశ్వర్లు బజారుకు సిసి రోడ్డు వెయ్యటం జరిగింది.గతంలో నిబంధనలు పాటించకుండా సిసి రోడ్ వేయటం కారణంగా రోడ్డుపైనే నీళ్లు నిలిచి ఉంటున్నాయి. కొద్దిపాటి వర్షానికి బురదమయం అవుతున్నాయి.. వారం పైగా నీళ్లు నిలిచి ఉండటం వలన దోమల చేరుతున్నాయి.దానివల్ల దోమలు ఈగలు పురుగులు దుర్వాసన వస్తుంది.సీసీ రోడ్డుపై నీళ్ళు ఉండటం వల్లన ప్రజలు నడవడానికిన ఇబ్బందిగా వుంటుంది.ఆ నీళ్లు బయటకు వెళ్ళేటట్టు మార్గం చూపగలరని అధికారులు పార్టీ నాయకులను తక్షణం వాటర్ బయటికి వెళ్లే మార్గం చూపించగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

## పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా





తిరుమలాయపాలెం సెప్టెంబర్ 14తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు తిరుమలాయపాలెం పిండ్రిప్రోలు కేశవాపురం అజ్మీర తండా తెట్టెలపాడు దమ్మాయిగూడెం పాతర్లపాడు హైదర్ సాయిపేట చంద్రు తండా గోల్ తండా జోగులపాడు మేడిద పల్లి ఏలువారి బీరోలు బచ్చోడు బచ్చోడు తండా జూపెడ కాకరవాయి సోలిపురం సుద్దవాగు తండా రఘునాథ పాలెం హస్నాబాద్ మహమ్మదాపురం ఇస్లావత్ తండా గ్రామాలకు చెందిన ఒక్కొక్క కుటుంబాలకు 10000 రూపాయలు చొప్పున 70 కుటుంబాలకు సుమారు 7 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ బత్తుల రవికుమార్ ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ మాజీ రామసహాయం అరవింద్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి ఎంపిటిసిలు గోళ్ళ లింగయ్య గుగ్గిళ్ళ అంబేద్కర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి షేక్ సైఫుద్దీన్ లంజపల్లి శ్రీనివాస్ హలావత్ శ్రీనివాస్ పంది అంజయ్య కట్యూరి శ్రీనివాస్ రెడ్డి మోరపాక నాగయ్య గూడూరు ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి రావూరి యాకుబ్ రావు చామకూరీ శ్రీనివాస్ పప్పుల సుధాకర్ . బోడ బాలాజీ దొడ్డ గురవయ్య జడల రమేష్ సోమనబోయిన మహేష్. తిమ్మిడి వెంకట్ బెజ్జనబోయిన నరేష్ ఉపేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ రాంబాబు శ్రీను పుసులూరి సురేష్ షేక్ సలీం చీకటి శ్రీను ఫయాజ్ బానోతు రాజేష్ సిమ్లా పోలే పొంగు నరసింహారావు . ఉపేందర్ . భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ను వెంటనే విడుదల చేయండి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం వచ్చే బెన్ఫిట్స్ను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. జేఏసి సమావేశం రిక్కాబజార్ హైస్కూల్లో సింగారపు జయరాం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కమిటేషన్,గ్రాట్యూటి,న్యూ శాలరీ,జిఐఎస్,ఈఎల్ ఎన్ క్యాష్మెంట్స్,పిఆర్సి ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ప్రతినెల రూ.700 కోట్లు పెండింగ్ బిల్లులకు చెల్లిస్తుందని వాటిలో ఉద్యోగ విరమణ పొందిన వారికి ప్రత్యేక కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాంచంద్రరావు, శాంతయ్య,ఆదినారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


## చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయి.




మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//21 నెలలుగా అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.– కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం.

ఈరోజు 15న బంద్ ఛలో కలెక్టరేట్– మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి రామగుండంలో రాక్షస పాలన నడుస్తోంది. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యాన్ని ఖని చేస్తున్నారు... ప్రశ్నిస్తే కేసులు అడిగితే కుల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను " భయ భ్రాంతులకు గురి చేస్తు రాక్షస ఆనందం పొందుతున్నరని, రామగుండం నియోజకవర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ 21 నెలలుగా ఆరాచక పాలన సాగుతుందని, కూల్చివేతల పేరు తో చిరు క వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నరని నేపాల్లో ప్రజలు ఆరాచక పాలననుభరించలేక ప్రధాని సీటు దింపేశారని, రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే మరొకరు వచ్చి కూల్చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, దీంతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మీరు గోదావరిఖనిని ఏం చేయదలుచు కున్నారు.?అసలు మీ ప్రణాళిక ఏమిటి.? ప్రజలకు బహిరంగంగా వివరించాలని అన్నారు.ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపీసీలో కూల్చి వేసిన దుకాణదారులకు నష్టపరిహారం చెల్లించాలని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేశారుబి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని 15 న సోమవారం బంద్ తో పాటు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశం లోమాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, బారె అంజలి, నాయకులు బోడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్ గుంపుల లక్ష్మి, నూతి తిరుపతి, దేవరాజ్, నీరటీ శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, ఆర్మనపల్లి శ్రీనివాస్, సింహచలం రత్నకర్, జక్కుల తిరుపతి, బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రవన్, అవునూరి వెంకటేష్, కర్రీ ఓదేలు, యాసర్ల తిమైతి, వింటూ, రామకృష్ణ–కనకలక్ష్మి,బచ్చాల రాములు, రామారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి



( తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 14 ) తిరుమలాయపాలెం మండలంలో కేంద్రంలో నేడు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం వికలాంగుల ఆత్మబంధువు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత కార్మికులు చేనేత కార్మికులు బీడీ కార్మికుల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 2000 వచ్చే వాళ్ళ పెన్షన్ 4000 కు 4000 వచ్చే వాళ్ళ పెన్షన్ 6000 కు మొత్తమే పెన్షన్ రాని అర్హులకు కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కదలలేని వికలాంగులకు నెలకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ముట్టడి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి చేయూత పెన్షన్దారులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ తిరుమలయపాలెం మండలం అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది

## ఒప్పుకున్న సమస్యల పై సర్క్యులర్ లు జారీ చేయనందున స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బైకాట్ చేశాం.



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్సింగరేణి లో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని శుక్రవారం హైదరాబాద్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంకు లేఖ రాయడం జరిగిందని, దాని పై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి, ఒకసారి సిఅంగ్ ఎండి స్థాయి. స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పైఅనవసరపు విమర్శలు చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్టీయుసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారులను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసి ని బద్నాం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యం పై ఐఎన్టియుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్లు విజిలెన్స్ కేసులతో పాటు తదతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికులకు తప్పుడు సంకేతాలు ఇచ్చి ఆందోళనకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కార్మికుల అండతపోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులు సాధించే దుమ్ము,ధైర్యం ఒక్క ఏఐటియుసి ఉందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి ఆర్జ్ వన్ లో కూడా ఏఐటియుసి సమస్యల పరిష్కారం లో అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందని ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి అరెల్లి పోషం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఏఐటియుసి సమ్మె కు పిలుపునిస్తుందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు గుర్రం ప్రభుదాస్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, దోరగండ్లమల్లయ్య, ఎవిఎస్ ప్రకాశ్, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, అర్ రాజేశ్వరరావు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పితో బాధపడుతూ విద్యార్థిని ఆత్మహత్య



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఓడిగ హారిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. హారిక గత కొద్ది రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న క్రమంలో ఆదివారం రోజున మధ్యాహ్నం కడుపునొప్పి భరించలేక తన ఇంట్లో బెడ్ రూమ్ లో గల ఫ్యాన్ కి చీర తో ఉరివేసుకొని మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న పోలీసులు చేరుకొని మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రి కి తరలించారు. హారిక తల్లి వరలక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా మంచిర్యాల హైటెక్ సిటీ క్లబ్లో లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల బాధ్యులు అయినటువంటి మధుసూదన్ రెడ్డి సత్యపాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరములో లైన్స్ క్లబ్ సఖి సభ్యులు పాల్గొని పేషన్స్ని గైడ్ చేస్తూ వారి సేవలను అందించారు. ఈ మెగా క్యాంపులో రెనె హాస్పిటల్ కరీంనగర్ వైద్యులు చాలా విలువైన అసమానమైన వైద్యాన్ని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ క్యాంపులో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్, కార్డియాలజీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, మదర్ చైల్డ్ కేర్,ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజీ, యూరాలజీ,ఇన్ ఫర్టిలిటీ ఇలా అనేక విభాగాలని అందుబాటులో ఉంచారు. మంచిర్యాల వాసులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ సఖి ప్రెసిడెంట్ నాగుల రూప, రీజనల్ చైర్ పర్సన్ సురేందర్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ బండ శాంకరి, కట్ల భాగ్యలక్ష్మి, క్లబ్ బోర్డు మెంబర్ గజ్జల శోభారాణి పాల్గొన్నారు

